ముస్లింలకు భోజనం వడ్డిస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

వేములపల్లిలో ఇఫ్తార్ విందు

వేములపల్లి, ఏప్రిల్ 10: మండల కేంద్రంలోని ఉస్మానియా మసీదులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముస్లింలకు బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్‌ను ముస్లింలు ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

గంగామ్మ పండుగకు రండి

● మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు మాధారం కలాన్ గ్రామస్తుల ఆహ్వానం

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

శాలిగౌరారం, ఏప్రిల్ 10: మండలంలోని మాధారం కలాన్ గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం గంగాదేవమ్మ పండుగ ఈనెల 14, 15న నిర్వహించనున్నందున రావాలని కోరుతూ గ్రామ యాదవులు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి పండుగకు రావాలని ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో కలిసిన వారిలో జెర్రిపోతుల చంద్ర మాళిగౌడ్, చింతల శంకర్, నోముల శ్రీనివాస్, ఎల్లంల శంకర్, పరమేశ్, జలెంధర్ తదితరులు ఉన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

● అడవిదేవులపల్లి మండల సమావేశంలో ఎంపీపీ బాలాజీనాయక్

మాట్లాడుతున్న ఎంపీపీ బాలాజీనాయక్

అడవిదేవులపల్లి, ఏప్రిల్ 10: వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందుల్లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి లో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు మందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కరెంట్ కోతలు లేకుండా ఎప్పటికప్పుడు విద్యుత్ అధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో ఎంపీడీఓ కరుణాకర్‌రావు, తాసీల్దార్ సురేశ్‌కుమార్, ఆర్ఐ శ్యామ్‌కుమార్, ఎంపీటీసీ కుర్ర కాంతికృష్ణ కాంత్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పెరిగిన వేతనాలు అమలు చేయాలి

కార్మికులతో మాట్లాడుతున్న ఐలయ్య

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 10 : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పెరిగిన వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. మండలంలోని గోపలాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బెల్లి లింగయ్య, వడ్లకొండ కావ్య, సాయిని శ్యామల, భద్రబోయిన పద్మ, మల్లేశ్, వెంకన్న, మంజుల, పద్మ, అరుణ, అలివేలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసవీక్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ సభ్యులు, డిపో మేనేజన్ పాల్

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 10 : వాసవీక్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ రేపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాసవీక్లబ్ 104(ఏ) ఉమ్మడి జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్, కోశాధికారి కలకోట లక్ష్మయ్య,ఆర్టీసీ డీఎం పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లబ్ ఐఈసీ ఆఫీసర్ తెడ్ల జవహర్‌బాబు, ఐఈసీ బండారు వెంకటేశ్వర్లు,గుండా మల్లయ్య, జనార్దన్, నీలా ఆనంద్, ఉప్పలవిద్యాసాగర్, లకుమారపు పాండురంగయ్య, మందలపు శ్రీనివాస్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

CHANGE OF NAME
★I, AFREEN ARA (Old Name), R/o. 5-10-96, Manyamchalka Street, Nalgonda Town Dist., TS. Changed My Name as AFREEN AARA (New Name), W/o. Mohammed Abdul Moqtadeer.
NT-339403

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలి

● కలెక్టర్ దాసరి హరిచందన

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ హరిచందన.

మిర్యాలగూడ, ఏప్రిల్ 10: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని, రిసెప్షన్‌ను, ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్‌లను, ఈవీఎంల కమీషనింగ్ రూమ్‌లను బుధవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్లు తదితర అంశాలపై ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇక్కడే డీఆర్‌సీ కేంద్రాలను,స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసిన విషయాన్ని తెలుసుకోని గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకోని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్ రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తాసీల్దార్ హరిబాబు ఉన్నారు.

రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే సహించేది లేదు: ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి, ఏప్రిల్ 10 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహి ంచినప్పుడు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ చందనాదీప్తి బుధవారంఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీయ పార్టీల నాయకులు సభలు, ర్యాలీలు నిర్వహించే సమయంలో ప్రజల్లో వివిధ వర్గాల్లో మతపరమైన, తెగ, కులం, వర్గం లేదా భాషా పరమైన అంశం ఆధారంగా విద్వేషాన్ని రెచ్చగొట్టేలా, వ్యక్తికి ఫలానా అభ్యర్థికే ఓటు వేయమని బలవంతం చేస్తే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

మెరుగైన సమాజం కోసం సీసీ టీవీల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్పీ చందనాదీప్తి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయ ని పేర్కొన్నారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా మారుతున్నందున ప్రతి గ్రామాలు, పట్టణాలు, వ్యాపార సముదాయాల్లో, రహదారి కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా దాతలు ముందుకు రావాలని కోరారు.

గొంతెండుతున్నా... గోడు పట్టదా...!

● ఊట్కూరులో మూడు వార్డుల్లో నీటి ఎద్దడి
● నెలరోజులైనా పట్టించుకోని అధికారులు

ఊట్కూరులో ప్రైవేటు బోరు నుంచి వేస్తున్న పైపులైన్

నిడమనూరు, ఏప్రిల్ 10 : మండలంలోని ఊట్కూరు గ్రామంలో 1,2,3 వ వార్డుల్లో పంచాయతీ బోర్లలో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో తీవ్ర తాగు నీటి సమస్య తలెత్తింది. గొంతు తడుపుకునేందుకు నానా అవస్థలు దుస్థితి. సమస్యను పరిష్కరించాలని అధికారులకు కోరినా చలనం లేదు. దాంతో వారి దాహార్తిని తీర్చేందుకు ఓ రైతు వ్యవసాయ బోరు నుంచి సొంత ఖర్చులతో కాంగ్రెస్ ఊట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగ్ నర్సింహ పైపులైన్ వేయించాడు. ముత్యాలమ్మ, కనకదుర్గమ్మ కాలనీల్లో నెల రోజులుగా తాగు నీటి ఎద్దడిపై పంచాయతీ కార్యదర్శి అహల్యకు వివరించామని, నిధుల్లేవంటూ పట్టించుకోకపోవడంతో రైతుకొండల్‌ను ఒప్పించి వ్యవసాయ బోరు నుంచి పైపులైన్ నిర్మాణానికి పూనుకున్నట్లు నర్సింగ్ వెల్లడించారు. ఈ విషయమై ఊట్కూ రు జూనియర్ పంచాయతీ కార్యదర్శి అహల్య వివరణ కోరగా 20 రోజులుగా ఓ రైతు వ్యవసాయ బోరును లీజుకు తీసుకునేందుకు యత్నించినట్లు తెలిపారు. నాలుగు ఇండ్లకు మాత్రమే ఇబ్బందులున్నాయని, పంచాయతీ బోరుకు చేతి పంపు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నిధుల్లేకపోయినా పైపులైన్ నిర్మాణం కోసం పైపులు తెచ్చేందుకు చూస్తుండగా ఈ లోగా పైపులైన్ నిర్మించినట్లు వివరించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకుంటాం.

కేఎన్ఎం కళాశాలలో జ్యోతిబా పూలే జయంతి

జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 10: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1,2 ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. జ్యోతిరావుపూలే అణాగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎన్.కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

అనుముల మండలం అలీనగర్‌లో గ్రాడ్యుయేషన్ డే

హాలియా, ఏప్రిల్ 10 : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డేను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు నేర్చుకున్న నైపుణ్యాలను పేరెంట్స్ ముందు ప్రదర్శించారు. కార్యక్రమంలో సీడీపీఓ గంధం పద్మావతి , అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, టీచర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గంగాధర్‌రావు

నకిరేకల్, ఏప్రిల్ 10 : మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందికంటి నడిపి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గంగాధర్‌రావు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15 వేలు అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ భుజంగరావు, గొడ్డేటి సైదులు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను యాదవ్ తదితరులు ఉన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

నకిరేకల్, ఏప్రిల్ 11 : తాటి చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన భూపతి చినమదార్‌గౌడ్ తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారీ కింద పడి బలమైన గాయాలయ్యాయి. తలకు బలంగా దెబ్బ తగలడంతో మరణించాడు. చినమదార్ మృతదేహానికి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య నివాళులర్పించి కుటు ంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మదార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మార్కెట్‌లో రంజాన్ సందడి

● సేమియా...డ్రైఫ్రూట్స్‌కు భలే గిరాకీ

రామగిరి, ఏప్రిల్ 10: రంజాన్‌ను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో మార్కెట్ సందడి కనిపించింది. ముఖ్యంగా సెమియా... (షీర్ కుర్మా)కు కావాల్సిన వస్తువులతోపాటు వివిధ డ్రైఫ్రూట్స్ కొనుగోలు చేశారు. అలాగే వస్త్ర, వ్యాపార దుకాణాలు కిక్కిరిశాయి.

ఈద్గాహ్‌వద్ద రంజాన్‌కు ఏర్పాట్లు

ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న పీస్ కమిటీ సభ్యులు

రామగిరి, ఏప్రిల్ 10 : రంజాన్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులోగల ఈదాగాహ్ వద్ద దర్గా ఉత్సవ కమిటీ, పీస్ కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎంఏ హఫీజ్‌ఖాన్ బుధవారం ఏర్పాట్లు పరిశీలించారు. వేల సంఖ్యలో ముస్లింలు ప్రార్థనకు తరలి వస్తారని, వేసవిని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా షామీయానాలు, తాగునీరు వసతి మున్సిపల్ యంత్రాంగం ఏర్పాటు చేసిందన్నారు.. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పార్కింగ్, బారీకేడ్లు, వాటర్, స్టేజీ ఏర్పాట్లు, చెత్త బుట్టలు, మురుగుదొడ్లు, టెంట్ ఇతర అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆయన వెంట కమిటీ సభ్యులు ఉన్నారు.

ఉపాధ్యాయుడు సైదులుకు నివాళి

సైదులు ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

త్రిపురారం, ఏప్రిల్ 10: మండలంలోని చెన్నాయిపాలెం పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సామ సైదులు మరణం పాఠశాలకు తీరని లోటని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన సైదులు చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, సైదయ్య, అంజమ్మ, మల్ల, నర్సింహాస్వామి, మాలోతు దశరథనాయక్, శ్రీదేవి, దుర్గా మల్లేశ్వరి, తీర్పమ్మ, రాము, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలూనాయక్ రంజాన్ శుభాకాంక్షలు

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 10 : పవిత్ర రంజాన్ మాసాన్ని ముస్లింలు సంతోషాల నడుమ జరుపుకోవాలని ఎమ్మెల్యే బాలూనాయక్ ఆకాంక్షించారు. వారికి శుభకాంక్షలు తెలిపారు. ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

నేటి నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

గుర్రంపోడ్, ఏప్రిల్ 10 : మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి 7వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నాగరాజు, అజయ్,స్వామి,నవీన్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు తమ టీమ్ పేర్లను సెల్ నంబర్ 9701151789 ద్వారా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

చందంపేట, ఏప్రిల్ 10 : ఉగాది వేడుకలను చందంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని యాపలపాయతండా, దేవరచర్ల, పెద్దమునిగల్, చిన్నమునిగల్, బచ్చాపురం, పోల్యనాయక్‌తండా, మానావత్‌తండా, రేకులగడ్డ గ్రామాల్లో బుధవారం ఉగాదిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని తుల్జా భవాని అమ్మవారికి పూజలు నిర్వహించడంతో పాటు నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పూజారి రఘు భగత్, జీవన్, భజరంగ్, చిన్ననాయక్, బాబులాల్, హరినాయక్, మకట్‌లాల్, శంకర్‌నాయక్, బిచ్యనాయక్, బుజ్జినాయక్, దేవుజానా యక్, సక్రూనాయక్, లక్ష్మినాయక్, శ్రీనునాయక్, రమేశ్, హన్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 10 : నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని వాసవీ క్లబ్ ఉమ్మడి జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్ అన్నారు. పట్టణంలోని సీతారాంపురానికి చెందిన గుండా నాగమణి (73)బుధవారం మృతి చెందడంతో ఆమె కండ్లు దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకరించడంతో వాసవీ క్లబ్ డైమాండ్ నేత్రనిధి పట్టణాధ్యక్షుడు మాశెట్టి శ్రీనివాస్‌కి అందజేశారు. నేత్రదానానికి అంగీకరించిన నాగమణి కుటుంబ సభ్యులను ఐపీసీ విజయభాస్కర్, వాసవీ కుసుమాంబ అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ పీఆర్ఓ రాయపూడి భవాని,కుసుమాంబ క్లబ్ ప్రెసిడెంట్ గుండా లక్ష్మి, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్లు గుమ్మడవెల్లి ప్రభాకర్, బోనగిరి పవన్‌కుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 10: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అమ్మనబోలు నుంచి నార్కట్‌పల్లి వైపునకు ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా అమ్మనబోలు గ్రామ శివారులో పట్టుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నగదు పట్టివేత

నార్కట్‌పల్లి,ఏప్రిల్ 10: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భాగంగా వాహనాల తనిఖీ చేస్తుండగా వేర్వేరు వ్యక్తుల నుంచి ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 3,42,000లు పట్టుకున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. డబ్బును ట్రైజరీకి అప్పగించినట్లు చెప్పారు.

చిట్యాల: వట్టిమర్తి స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.1.30 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.



పుట్టంగండి పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న పెంటారెడ్డి

ఏఎమ్మార్పీ నుంచి తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

● లిఫ్ట్ ఇరిగేషన్ సలహాదారుడు పెంటారెడ్డి

పెద్దఅడిశర్లపల్లి ఏప్రిల్ 10 : సాగర్ నీటి మట్టం గణనీయం తగ్గుతున్న నేపథ్యంలో ఏఎమ్మార్పీ ప్రాజెక్టు నుంచి జిల్లా, జంటనగరాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని లిఫ్ట్ ఇరిగేషన్ సలహాదారుడు పెంటారెడ్డి సూచించారు. ఏఎమ్మార్పీ ప్రాజెక్టు పరిధిలోని పుట్టంగండి పంపుహౌస్‌ను బుధవారంఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక సమస్యల నిలిచిన యూనిట్ -1 మోటర్లను రన్ చేయడంతో పాటు పంపుహౌస్‌లో చేపడుతున్న గ్రౌడింగ్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. జీరో పాయింట్ వద్ద హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఏర్పాటు చేస్తున్న అత్యవసర మోటర్ల ద్వారా సులువుగా నీటిని తరలించే వెసులు బాటు ఉన్నందున్న మెట్రో బోర్డు అధికారుల సహకారంతో ప్రాజెక్టు నీటి నీటి తరలింపు చేయాలని సూచించారు.

ప్రాజెక్టు పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ అజయ్‌కుమార్, ఈఈ జీజేవీ సత్యనారాయణ, ఏఈలు శ్రావణ్‌కుమార్, శిల్ప, జెన్‌కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్‌కు గ్రామస్తుడి ఫిర్యాదు

రామగిరి, ఏప్రిల్ 10: అనుమతి లేకుండా పాఠశాల విధులకు గైర్హాజరవుతూ, కొన్నేండ్లుగా ప్రధానోపాధ్యాయుడు సహ ఉపాధ్యాయుడితో కలిసి షిఫ్ట్ పద్ధతిలో పాఠశాల నిర్వహిస్తున్నాడని వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ అడవిదేవులపల్లి మండలం జిలకరకుంట తండాకు చెందిన రాజు బుధవారం కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పసుల కాశయ్య, ఉపాధ్యాయుడు సొంత వ్యాపారాల నిమిత్తం మిర్యాలగూడలో తిరుగుతూ పాఠశాలకు హాజరుకావడం లేదని రిజిస్టర్‌లో దొంగ సంతకాలు పెడుతూ వేతనాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వివరించారు. పాఠశాలలో సెలవుల పెట్టకుండా మిర్యాలగూడలో సొంత పనులపై తిరిగిన ఫోటోలు, వీడియో ఫుటేజ్‌లను సంబంధిత పత్రాలను సీడీ, పెన్‌డ్రైవ్, హెచ్ఎం కాశయ్య సెలవు పెట్టలేదని కాంప్లెక్ హెచ్ఎం నిరూపణ చేసి పత్రాన్ని సైతం కలెక్టర్‌కు అందజేశారు.

నా దృష్టికి రాలేదు

జిలకరతండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశయ్య విధులకు హాజరుకాకుండా రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న విషయం నా దృష్టికి రాలేదు. విధులకు హాజరుకాకుండా ఉన్న విషయంపై కఠినంగా వ్యవహరించడంతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి కఠిన చర్యలు తీసుకుంటాం.

-భిక్షపతి, డీఈఓ

నిరుపయోగంగా బెజ్జికల్ సహకార భవనం

తాళం వేసి ఉన్న ప్రాథమిక సహకార సంఘం భవనం

సంఘంలో పెంట దిబ్బలు

● అస్తవ్యస్తంగా నిర్వహణ
● రూ.13లక్షలతో ఇటీవల మరమ్మతు
● వినియోగంలోకి తేవాలని రైతుల వేడుకోలు

త్రిపురారం, ఏప్రిల్ 10: మండలంలోని బెజ్జికల్ గ్రామ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం నిర్వహణ లేకపోవడంతో అస్తవ్యస్తంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పెంట దిబ్బలు, గడ్డివాములకు నిలయంగా మారింది. అదే గ్రామంలోనే నివాసం ఉంటున్న సంఘం ఉద్యోగి పెంట దిబ్బలు, గడ్డివాము, వడ్లకు, ఇంటి వస్తువుల నిల్వలకు వాడుకుంటున్నారని, ఇప్పటివరకు గ్రామస్తులు ఎవరూ సహకార సంఘం కార్యాలయంలో లోపలికి వెళ్లలేదని ప్రజలు వాపోతున్నారు.

రూ.13 లక్షలతో మరమ్మతు

బెజ్జికల్ సహకారం సంఘం కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో రూ.13 లక్షలతో ఏడు నెలల క్రితం మరమ్మతు చేపట్టారు. ప్రహరీ కూడా నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క ఎరువు బస్తా, విత్తనాలు కాని అమ్మలేదని, గ్రామంలో ఉండే సీఈఓ, క్లర్క్ వారి అవసరాల కోసమే అది ఏర్పాటు చేసినట్లుగా ఉందని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అందరికీ ఉపయోగపడేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

తక్షణమే చర్యలు తీసుకుంటాం

ఇప్పటివరకు మా దృష్టికి రాలేదు. త్వరలోనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

-కొరివి నర్సయ్య (సీఈఓ)